సనాతన ధర్మం లో మహాలయ పక్షం ఆచరణ – కుటుంబ వ్యవస్థకు ఇవ్వబడిన ప్రాధాన్యత

అథ సప్త గోత్ర క్రమః


శ్లో. మాతాపితాచభార్యాచ భగినీ దుహితా తథా,
పితృష్వసా మాతృష్వసా సప్త గోత్రా: ప్రకీర్తితాః
(యల్లాజీయమ్)

సప్త గోత్రులనగా-
1. తల్లి వంశీకులు (24),
2. తండ్రి వంశీకులు (20)
3. భార్య వంశీకులు (16)
4. అక్కాచెల్లెళ్ల అత్తవారి వంశీకులు (12)
5. కూతుళ్ళ అత్తవారి వంశీకులు (11)
6. మేనత్తల అత్తగారి వంశీకులు (పితృష్వస)(10)
7. తల్లి తోబుట్టువు లైన (పినతల్లి పెదతల్లి) వంశీకులు (మాతృష్వస) (8)

మొత్తం 101 సప్త గోత్రములవారు మహాలయమున తరించెదరు.

మానవ సంబంధ విషయములలో ఏనాడో ఏర్పరచిన సంఘు జీవన విధానములో ఎంత శాస్త్రీయత వున్నదో పై క్రమం చూస్తే అర్థమవుతుంది







పితృ యజ్ఞము - జన్యుశాస్త్రం

ధర్మసింధు అనే ధర్మశాస్త్ర గ్రంధం లో తృతీయ పరిచ్ఛేదము (షోడశ సంస్కారముల ఆచరణ గురించి) లో 'అసపిండ' నిర్ణయము అనే అంశము క్రింద పిండము అనగా జన్యువు అనే అర్థం సూచించబడినది. పితృయజ్ఞములో ఆవాహన చేసే వారి నేపథ్యము సక్రమంగా జన్యుశాస్త్ర సాంకేతిక పదజాలం తో చెప్పబడింది.

శ్లో. లేపభాజ శ్చతుర్థాద్యాస్తద్రాద్యా: పిండభాగినః
పిండదస్సప్తమస్తేషామ్ సాపిండ్యం సాప్తపౌరుషం (మాత్స్య వచనము)

పిండములు పొందు ముగ్గురి పైన నాల్గవ వారి నుండి పై ముగ్గురు లేపము అనగా పిండశేషకణములు పొందువారు వారిపైన ఏడవ వారు పిండలేపమునిచ్చు దాత అని తాత్పర్యము (Sources for genes are from father 7+ mother 7+ maternal grand parents 7+7, in all 28)





సాపిండ్యులు 7 తరాలు

1,2,3 పిండభాగులు   4,5,6 లేపభాజులు   7 పిండదాత

తల్లి నుండి క్రమం: మాతృ, పితామహి, ప్రపితామహి
తల్లితండ్రి నుండి క్రమం: మాతామహ,మాతు: పితామహ, మాతు: ప్రపితామహ
తల్లితల్లి నుండి క్రమం: మాతామహి,మాతు: పితామహి, మాతు: ప్రపితామహి

'ఏడు తరాలు' అన్న మాటకు వున్న విలువ

సాపిండ్యులు

తండ్రి నుండి క్రమం

వృద్ధ ప్రపితామహ వృద్ధ పితామహ 7
వృద్ధ ప్రపితామహ ప్రపితామహ 6
వృద్ధ ప్రపితామహ పితామహ 5
వృద్ధ ప్రపితామహ 4
ప్రపితామహ 3
పితామహ 2
పితృ 1



సాపిండ్యులు

తల్లి నుండి క్రమం

7. వృద్ధ ప్రపితామహ వృద్ధ పితామహి
6. వృద్ధ ప్రపితామహ ప్రపితామహి
5. వృద్ధ ప్రపితామహ పితామహి
4. వృద్ధ ప్రపితామహి
3. ప్రపితామహి
2. పితామహి
1. మాతృ

కర్త

Flow Chart of Genes

as indicated in ancient sciences

ప్రాచీన శాస్త్రములలో సూచించిన

జన్యుక్రమము

సాపిండ్యులు

తల్లి తండ్రి నుండి క్రమం

మాతామహ 1
మాతు: పితామహ 2
మాతు: ప్రపితామహ 3
మాతు: వృద్ధ ప్రపితామహ 4
మాతు: వృద్ధ ప్రపితామహ పితామహ 5
మాతు: వృద్ధ ప్రపితామహ ప్రపితామహ 6
మాతు: వృద్ధ ప్రపితామహ వృద్ధ పితామహ 7



సాపిండ్యులు

తల్లి తల్లి నుండి క్రమం

1. మాతామహి,
2. మాతు: పితామహి,
3. మాతు: ప్రపితామహి
4. మాతు: వృద్ధ ప్రపితామహి
5. మాతు: వృద్ధ ప్రపితామహ పితామహి
6. మాతు: వృద్ధ ప్రపితామహ ప్రపితామహి
7. మాతు: వృద్ధ ప్రపితామహ వృద్ధ పితామహి

A gene is the basic physical and functional unit of heredity. Genes are made up of DNA

ధర్మ శాస్త్ర విషయములు - సగోత్రీకులు అనగా:

యల్లాజీయమ్ అను ధర్మ శాస్త్రము ప్రకారము:

ఆ సప్తమాదేక కులోద్భవానాం సపిండ సంజ్ఞా భవతి ద్విజానామ్ !
చతుర్దశాత్సోదక సంజ్ఞకాస్స్యు సగోత్రజాత్తత్పరి మేక వింశాత్ !!

సప్తమే దశ రాత్రం స్యాదూర్ధ్వం సప్త త్ర్య హం భవేత్
ఏకాహం తత ఊర్ధ్వం స్యాదేక వింశాన్నివర్తతే

గోత్రము >	వంశము		జాతామృతాశౌచములు
	7 తరములు	సపిండులు	10 రోజులు
	తరువాత 7 తరములు	సోదకులు	3 రోజులు
	తరువాత 7 తరములు	సగోత్రీకులు	ఒక రోజు

తాత్పర్యము: 21 తరము తరువాత వంశానుగత సంబంధము వుండదు

మహా గురువులు అనగా:
తల్లి, తండ్రి, జ్ఞానమును ఇచ్చిన గురువు
(గాయత్రీ ఉపదేశము చేసిన గురువు)



విశ్వేదేవులు - పితృదేవతల అంగ రక్షకులు

దక్షస్య దుహితా సాధ్వీ విశ్వా నామ ప్రకీర్తితా !
తస్యా: పుత్రా మహావీర్యా: విశ్వే దేవా స్త్రయోదశ!


సాధ్వి అయిన దక్షప్రజాపతి పుత్రిక విశ్వ అను పేరు గాంచిన ఆమెకు మహావీరులైన పదముగ్గురు పుత్రులే విశ్వే దేవులు.

ఇష్టి శ్రాద్ధే దక్ష క్రతూ సంకీర్త్యౌ వైశ్వదేవకౌ,
నాందీ ముఖే సత్యవసూ సాపిండ్యే కాల కాముకౌ,
పురూరవార్ద్రవౌచైతౌ పార్వణే సముదాహృతౌ,
హేమ శ్రాద్ధే ధను రుచీ తీర్థే ధూరి విలోచనౌ,
ఏకోద్దిష్టే రుద్ర సంజ్ఞౌ విశ్వేదేవా స్త్రయోదశ!

ఇష్టి శ్రాద్ధమునందు దక్ష, క్రతువు లు, నాందీముఖము నందు సత్య, వసు లు, సపిండీకరణము నందు కాల, కాముక, పార్వణము (ప్రత్యాబ్దికము) నందు పురూరవ, ఆర్ద్రవ లు, హిరణ్య శ్రాద్ధమునందు ధను రుచి లు, తీర్థ శ్రాద్ధమునందు ధూరి, విలోచనులు, ఏకోద్దిష్టమునందు రుద్ర అను విశ్వ దేవతలను అర్చించాలి.

శ్రాద్ధము	అర్చించవలసిన విశ్వేదేవుల సంజ్ఞలు
ఇష్టి	దక్ష, క్రతువు
నాందీముఖము	సత్య, వసు
సపిండీకరణము	కాల, కాముక
పార్వణము (ప్రత్యాబ్దికము)	పురూరవ, ఆర్ద్రవ
హిరణ్య శ్రాద్ధము	ధను, రుచి
తీర్థ శ్రాద్ధము	ధూరి, విలోచన
ఏకోద్దిష్టము	రుద్ర

ఆధారము: యాజుష అపర ప్రయోగానుక్రమణిక



శ్రాద్ధదేవతల ఆసన క్రమం

పితృగణములు

సప్తైతే యజతాం శ్రేష్ఠ! స్వర్గే పితృగణాస్మృతాః
చత్వారో మూర్తిమన్తశ్చ త్రయస్తేషా మమూర్తయః !!

బ్రహ్మ
↓
ప్రజాపతులు
↓
పితరులు



అమూర్తులు			మూర్తిమంతులు			
వైరాజులు	అగ్నిష్వాత్తులు	బర్హిషదులు	సుకాలులు	భాస్వరులు	సుస్వధులు	సోమపులు
దేవగణములు		దేవతలు, యక్షులు, గంధర్వులు, రాక్షసులు, నాగులు, సర్పములు, సుపర్ణులు	ద్విజులు (విప్రగణము)	క్షత్రియ గణము	వైశ్య గణము	శూద్ర గణము
ఆరాధిస్తాయి		ఆరాధిస్తారు	ఆరాధిస్తారు			

ద్విజ, క్షత్రియ, వైశ్య, శూద్ర గణములు 'వర్ణములు'.
నేటి కాలపు 'కులములు' కాదని గమనించాలి.

ఆధారము:
శ్రీ హరివంశ మహాపురాణము
శ్రీ భాష్యకార సిద్ధాంత పీఠము వారి ప్రచురణ

పితృగణములు

జన్య శాస్త్ర విజ్ఞానము

సప్తైతే యజతాం శ్రేష్ఠ! స్వర్గే పితృగణాస్మృతాః
చత్వారో మూర్తిమన్తశ్చ త్రయస్తేషా మమూర్తయః !!

ఆధారము:
శ్రీ హరివంశ మహాపురాణము
శ్రీ భాష్యకార సిద్ధాంత పీఠము వారి ప్రచురణ

బ్రహ్మ
↓
ప్రజాపతులు
↓
పితరులు

అమూర్తులు: వైరాజులు, అగ్నిష్వాత్తులు, బర్హిషదులు

మూర్తిమంతులు: సుకాలులు, భాస్వరులు, సుస్వధులు, సోమపులు

సగోత్రీకులు 15 నుండి 21 తరముల వంశజులు

సోదకులు (సమానోదకులు) 8 నుండి14 తరముల వంశజులు

సపిండులు 7 తరముల వంశజులు
- పిండదాత 7 వ తరము వారు
- లేపభాజులు 4,5,6 తరముల వారు
- పిండభాగులు
  - *ఆదిత్య రూపులు 3వ తరమువారు
  - *రుద్ర రూపులు 2వ తరమువారు
  - *వసు రూపులు 1వ తరము వారు



మర్త్యలోకమున జీవించువారికి వారి పైన 21 తరాల వరకు మరణించిన వారిని పితృదేవతలుగా పరిగణిస్తారు.
ఆ పైవారందరూ మూర్తిమంతులుగా వర్గీకరించిన పితరులు.
21 తరాల పితృదేవతలలో మొదటి 3 తరాల వారికే (పిండభాగులు) శ్రాద్ధకర్మలు నిర్దేశించబడినవి.

ఆధారము: ధర్మసింధు (అసపిండ నిర్ణయము)

పితృగణములు - పితృ దేవతలు
బ్రహ్మ తరువాత ప్రజాపతుల తరువాత పితరులు అనే ఒక దేవతా వర్గము. ఈ వర్గము లో 7 విధములైన పితరులు వుంటారు. అందులో 3 అమూర్తులు (వైరాజులు, అగ్నిష్వాత్తులు, బర్హిషదులు - వీరు దేవతలకు మూల పురుషులు) 4 మూర్తులు (సుకాలులు, భాస్వరులు, సుస్వదులు, సోమపులు) మానవులకు (బ్రాహ్మణ క్షత్రియ, వైశ్య, శూద్ర వర్ణముల మూల పురుషులు) (ఇక్కడ వర్ణము అనగా నేటి కాలపు కులము కాదు)

ఈ పితృ గణము తరువాత మానవ రూపములో సంచరించి మరణించిన 21 తరముల వారి లో మొదటి 7 తరముల వారు సగోత్రీకులు, తరువాత 7 తరములవారు సోదకులు, తరువాత 7 తరముల వారు 'సపిండులు' పితృ దేవతలుగా చెప్పబడినారు. సపిండులలో మొదటి స్థాయి లో 'పిండదాత' (జీవించి వున్నవారి నుండి 7 వ తరము వాడు), తరువాత 3 తరాల వారు 'లేపభాజులు', తరువాత 3 తరాలవారు ఆదిత్య, రుద్ర, వసు రూపములతో 'పిండభాగులు' అనబడతారు. ఈ పిండ బాగులకే శ్రాద్ధములు నిర్వహిస్తారు. (పితృ సంబంధ విజ్ఞానము ప్రాచీన కాలపు జన్యు శాస్త్ర విజ్ఞానమే). ప్రాచీన శాస్త్రజ్ఞులైన ఋషులు "జన్యువు" (జీన్) ను "పిండము" అని భావించారు.

(ఆధారము: ధర్మ సింధు - అసపిండ నిర్ణయము, హరివంశ మహాపురాణము)

Posted in Quora Telugu 10/07/2023 00:32 hrs

వ్యాస విరచిత మహాభారత కావ్యములో భాగంగా హరివంశ పురాణం ప్రసిద్ధి చెందినది. ఇది కేవలం వంశక్రమం తెలిపే గ్రంథం కాదని మానవుడు సాధించిన విజ్ఞానమును తెలుపుతుందని మనలో చాలా మందికి తెలియదు. సుమారు 25 వేల శ్లోకములతో వున్న ఈ పురాణంలో శ్రాద్ధ కల్పము, పితృకల్పము పేర్లతో మొత్తం 9 అధ్యాయాలలో 465 శ్లోకములలో బ్రహ్మ మానస పుత్రుల నుండి మానవుల వరకు జీవ పరిణామ క్రమం సూచించబడింది. ఈ భాగం లోనే 82 శ్లోకములలో "పితృగణము"ల గురించిన వివరణ వున్నది.

సప్తైతే యజతాం శ్రేష్ఠ! స్వర్గే పితృగణాస్మృతాః
చత్వారో మూర్తిమన్తశ్చ త్రయస్తేషా మమూర్తయః !!

తా. స్వర్గము లో (అనగా పై లోకములలో) పితృగణములు ఏడు గా చెప్పబడుచున్నవి. అందులో 3 గణములు అమూర్తులు (రూపము లేనివారు) మరియు 4 గణములు మూర్తిమంతులు (రూపము వున్నవారు)


గణము వసించు లోకములు:


అమూర్తులు: 1. విరాజ ప్రజాపతి పుత్రులు - వైరాజులు. బ్రహ్మలోక వాసులు - దేవగణములు ఆరాధిస్తాయి. వీరి మానస పుత్రిక మేనా దేవి, హిమవంతుడి భార్య, అపర్ణ (ఉమ, పార్వతి), మైనాకుడు ల తల్లి. వీరు యోగులకు పితరులు. 2. మరీచి ప్రజాపతి పుత్రులు - అగ్నిష్వాత్తులు, సోమపద లోక వాసులు. త్రసరేణు ప్రమాణులు (ఇసుక) - దేవగణములు ఆరాధిస్తాయి. వీరి మానస పుత్రిక అచ్ఛోద (నది), పుడమి పై శంతనుడి భార్య సత్యవతిగా జన్మిస్తుంది, వ్యాసుడికి మాత. 3. పులస్త్య పుత్రులు - బర్హిషదులు, విభ్రాజ లోక వాసులు - దేవతలు, యక్షులు, గంధర్వులు, రాక్షసులు, నాగులు, సర్పములు, సుపర్ణులు వీరిని ఆరాధిస్తారు. వీరి మానస పుత్రిక - పీవరి. బ్రహ్మర్షుల పరంపర ఆద్యురాలు. మూర్తిమంతులు 4. వసిష్ఠ ప్రజాపతి పుత్రులు - సుకాలులు - జ్యోతిర్భాస లోక వాసులు - ద్విజులచే (విప్ర గణము) ఆరాధింపబడుతారు. వీరి మానస పుత్రిక - గౌ మరియు ఏకశృంగ పేర్లతో ప్రసిద్ధురాలు. 5. అంగిరస పుత్రులు - భాస్వరులు - మరీచి గర్భ లోక వాసులు - ఫలార్థులైన క్షత్రియ గణములచే ఆరాధింపబడుతారు. వీరి మానస పుత్రిక పేరు - యశోద, క్షత్రియ వంశముల ఆద్యురాలు. 6. కర్దమ ప్రజాపతి పుత్రులు, పులహుని నుండి ఉత్పన్నమైన వారు - సుస్వధులు - కామగ లోక వాసులు - వైశ్య గణముచే ఆరాధింపబడుతారు. వీరి మానస పుత్రిక పేరు - విరజ, నహుషుడికి భార్య, రాజర్షి అయిన యయాతి కి తల్లి. 7. సోమపులు - స్వధ యందు ఉత్పన్నులు (వసిష్ఠ తనయులు, కలి పుత్రులు, హిరణ్యగర్భుని పుత్రులు అని కూడా పేర్లు) - మానసములు అను లోక వాసులు - శూద్ర గణము చే ఆరాధించబడుతారు. వీరి మానస పుత్రిక - నర్మద, నదులలో శ్రేష్ఠమైనది. పురుకుత్సుని భార్య, త్రసదస్యుని మాత.

ప్రతి యుగమున ధర్మము నశించునపుడు మనువు అను ప్రజాపతి మరల శ్రాద్ధములను ప్రవర్తింపజేసి పితరులను తృప్తి పరచును.

త్రి గయలు

Thri Gayas




పంచ గయలు
Pancha Gayas
పిత్రుగయ (బ్రహ్మకపాలము)
Pitru Gaya (Badrinath)
Badrinath
శిరోగయ Gaya
Gaya
నాభిగయ Jajpur
Jajpur
మాతృగయ Matru Gaya
Siddhpur
పాద గయ Pada Gaya
Pithapuram
Pakistan
Islamabad
Nepal
Bhutan
Bangladesh
India
New Delhi
Mumbai
Hyderabad
Bengaluru
Chennai
Coimbatore
Myanmar
(Burma)
Bangkok
Bay of Bengal
Andaman Sea
Google

పంచగయ క్షేత్రాలు

ఒకప్పుడు గయాసురుడు అనే శక్తివంతమైన రాక్షసుడు ఉండేవాడు అతని వలన అరాచకాలను తుది ముట్టించడం తో అప్పుడు గయాసురుడు కోరిక మేరకు మహా శివుడు వరం ఇచ్చడు అప్పుడు ఏర్పడినవి ఈ గయలు. మన దేశంలో మొత్తం ఐదు గయలు ఉన్నాయి . అవి :-

1. శిరోగయ, 2. నాభిగయ, 3. పాదగయ, 4. మాతృగయ, 5. పితృగయ.

1.శిరోగయ:-

శిరోగయ బిహార్ రాష్టంలో ఫల్గుణీ నదీ తీరంలో వెలసింది. దీనినే బుద్ధగయ అని కూడా అంటారు.

గయ భారతదేశంలోని ఒక పవిత్ర ప్రదేశం, దాని గొప్ప సాంస్కృతిక మరియు మతపరమైన ప్రాముఖ్యతకు ప్రసిద్ధి. పురాణాల ప్రకారం, రాక్షసుడు గయాసురుని తల ఈ మందిరంలో ఉంచబడింది, దీనిని ఇప్పుడు సిరో గయా అని పిలుస్తారు. ఈ పుణ్యక్షేత్రం అన్ని పాపాల నుండి విముక్తి పొందగలదని నమ్ముతారు మరియు గయాసురుడిని అతని పాదాల క్రింద నొక్కిన విష్ణువు పాదముద్రలతో గుర్తించబడింది.

ఫాల్గుణి నది శిరో గయా పుణ్యక్షేత్రం దగ్గర ప్రవహించే పవిత్ర నది. ఈ నదీ ఒకప్పుడు పాలతో నిండి ఉండేదని, ఇప్పుడు ప్రార్థనలు మరియు ఆచారాలు నిర్వహించడానికి పవిత్ర స్థలంగా పరిగణించబడుతుందని నమ్ముతారు. హిందువులు ఫాల్గుణి నది వద్ద రావి, గానుగ మరియు మర్రి వంటి కొన్ని చెట్లను పవిత్రంగా భావిస్తారు మరియు భక్తులు ఈ చెట్లకు ప్రార్థనలు మరియు నైవేద్యాలు సమర్పిస్తారు.

గయలోని అత్యంత ప్రసిద్ధ ఆకర్షణలలో ఒకటి విష్ణుపాద ఆలయం, దీనిని ధర్మశిల ఆలయం అని కూడా పిలుస్తారు. రాముడు తన తండ్రి దశరథునికి పిండ ప్రధానం చేసిన ప్రదేశమని నమ్ముతారు. ఈ ఆలయం విష్ణువుకు అంకితం చేయబడింది మరియు 16 అంగుళాల పొడవు గల పాదముద్రలకు ప్రసిద్ధి చెందింది, ఇందులో విష్ణువు యొక్క ఆయుధాలైన శంఖం, చక్రం మరియు గదా చిహ్నాలు ఉన్నాయి. ఈ ఆలయం దాదాపు 100 అడుగుల ఎత్తులో ఉంది, దానికి మద్దతుగా ఎనిమిది చెక్కబడిన స్తంభాలు మరియు అష్టభుజి ఆకారం ఉంటుంది. ఆలయం తూర్పు ముఖంగా ఉంది మరియు పైన దాదాపు యాభై కిలోల బరువున్న బంగారు జెండా ఉంది.

అక్షయబత్, ఒక అమర మర్రి చెట్టు, మరణించిన ఆత్మల అన్ని అంత్యక్రియల ఆచారాలు జరిగే గయాలో ముఖ్యమైన ప్రదేశం. తెలుగు మాసమైన బాద్రపదలో చంద్రుని చీకటి వైపు పదిహేను రోజులలో ఇక్కడ తమ పూర్వీకులకు పిండ ప్రదానం చేయడం పవిత్రంగా భావిస్తారు. భక్తులు ఫాల్గుణి నది వద్ద జుట్టు తొలగించి, నదిలో స్నానం చేసి, విష్ణుపాద మందిరంలో తమ పూర్వీకులకు పిండ ప్రదానం చేస్తారు. భారతదేశం యొక్క గొప్ప సంస్కృతి మరియు మతపరమైన ప్రాముఖ్యతను అన్వేషించాలనుకునే వారు తప్పక సందర్శించవలసిన ప్రదేశం గయ.

2.నాభిగయ :-

జాజాపూర్, మరియు ఒరిస్సా రాష్ట్రంలో వైతరణి నదీ తీరంలో వున్న ప్రదేశంను "నాభిగయ" అని కూడా అంటారు.

3. పాదగయ:-

పిఠాపురం మరియు ఆంధ్ర ప్రదేశ్లో గయని పాదాలుండటం వలన అవి వున్న ప్రదేశం పిఠాపురాన్ని "పాదగయ" అని అంటారు.


4.మాతృగయ : –

గుజరాత్ రాష్టంలో మహేషన జిల్లాలో సరస్వతీ నదీ తీరంలో గల ప్రాంతాన్ని "మాతృగయ"అని కూడా అంటారు. బిందు సరోవరమనే మరో పేరు కూడా కలదు. అహమ్మదాబాదుకు 32 కి||మి|| దూరంలో గల మాతృగయలో మాతృవంశం వారికి పిండప్రదానం చాలా ముఖ్యం. ఒరిస్సాలోని భువనేశ్వర్కి 33 కి .మి.దూరంలో వున్న బిందు సరోవరం వద్ద కూడా పిండ ప్రదానాలు చేస్తారు.

5.పితృగయ : –

బధరీనాథ్, ఉత్తర ప్రదేశ్లోని అలకనందా నదీ తీరంలో గల "బ్రహ్మకపాలం" అనే ప్రదేశాన్ని "పితృగయ" అని కూడా అంటారు.

మరణం తర్వాత రూపం - ప్రయాణం మజిలీలు Form and Restings in Journey after death			
1	మరణదినాత్ Exit day 1	ప్రేత రూపం Preta Form	ప్రథమేహిని (ఆద్య మాసికం) Pradhamehini - (Aadya Masikam)
2	మరణదినాత్ Exit day 2	ప్రేత రూపం Preta Form	ద్వితీయేహిని Dwiteeyehini
3	మరణదినాత్ Exit day 3	ప్రేత రూపం Preta Form	తృతీయేహిని Triteeyehini
4	మరణదినాత్ Exit day 4	ప్రేత రూపం Preta Form	చతుర్థేహిని Chaturthehini
5	మరణదినాత్ Exit day 5	ప్రేత రూపం Preta Form	పంచమేహినిPanchamehini
6	మరణదినాత్ Exit day 6	ప్రేత రూపం Preta Form	షష్టిహిని Shashtyehini
7	మరణదినాత్ Exit day 7	ప్రేత రూపం Preta Form	సప్తమేహిని Saptamehini
8	మరణదినాత్ Exit day 8	ప్రేత రూపం Preta Form	అష్టమేహిని Ashmehini
9	మరణదినాత్ Exit day 9	ప్రేత రూపం Preta Form	నవమేహిని Navamehini
10	మరణదినాత్ Exit day 10	ప్రేత రూపం Preta Form	దశమేహిని Dashamehini
11	మరణదినాత్ Exit day 11	ప్రేత రూపం Preta Form	ఏకాదశేహిని - వృషోత్సర్జనం, ఏకోద్దిష్ట శ్రాద్ధం, ఆద్య, ద్వితీయాది (12), ఊనాది (ఊన మాసిక, త్రై పక్షిక, ఊన షాణ్మాసిక, ఊనాబ్ది - 4) షోడశ శ్రాద్ధములు, రుద్రగణ, వసుగణములకు(2), వృషోత్సర్జనాంగ శ్రాద్ధము(1) మొత్తం 19 పిండాలు Ekadashehini - Vrushotsarjanam, Ekoddishta Shraddham, Aadya etc Oonaadi Shodasha shraddhas, Rudragana, Vasugana, Vrushotsarjana Part - Total 19 Pindas
12	మరణదినాత్ Exit day 12	(సపిండీకరణం వలన) పితృ రూపం Pitru form due to (Symbolic) Sapindikaranam	ద్వాదశేహిని - స్వర్గ పాథేయము, (ఔపచారిక) సపిండీకరణం, ఊన మాసికం Dwadashehini - Swargapatheyamu, (Symbolic) Sapindeekaranam, Oona Masikam
13	2 పక్షములు Fortnights	పితృ రూపం Pitru form	ద్వితీయ మాసికం Dwiteeya Masikam
14	3 వ పక్షము Fortnight	పితృ రూపం Pitru form	త్రైపక్షికమాసికం Tripakshikam (Within 1st five days of fortnight)
15	4 పక్షములు Fortnights	పితృ రూపం Pitru form	తృతీయ మాసికం Triteeya Masikam
16	6 పక్షములు Fortnights	పితృ రూపం Pitru form	చతుర్థ మాసికం Chaturtha Masikam
17	8 పక్షములు Fortnights	పితృ రూపం Pitru form	పంచమ మాసికం Panchama Masikam
18	10 పక్షములు Fortnights	పితృ రూపం Pitru form	షాణ్మాసికం Shanmasikam
19	12వ పక్షము Fortnights	పితృ రూపం Pitru form	ఊన షాణ్మాసికం Oona Shanmasikam (Within 2nd - middle - five days of fortnight)
20	12 పక్షములు Fortnights	పితృ రూపం Pitru form	సప్తమ మాసికం Sapthama Masikam
21	14 పక్షములు Fortnights	పితృ రూపం Pitru form	అష్టమ మాసికం Ashtama Masikam
22	16 పక్షములు Fortnights	పితృ రూపం Pitru form	నవమ మాసికం Navama Masikam
23	18 పక్షములు Fortnights	పితృ రూపం Pitru form	దశమ మాసికం Dashama Masikam
24	20 పక్షములు Fortnights	పితృ రూపం Pitru form	ఏకాదశ మాసికం Ekadasha Masikam
25	22 పక్షములు Fortnights	పితృ రూపం Pitru form	ద్వాదశ మాసికం Dwadasha Masikam
26	24వ పక్షము Fortnights	పితృ రూపం Pitru form	ఊనాబ్దికం Oonabdikam (Within 3rd five days of fortnight)
27	24 పక్షములు Fortnights	పితృ రూపం Pitru form	సంవత్సర విమోక శ్రాద్ధము Samvatsara Vimoka Shraddham (Actual Sapindeekaranam day)
28	అబ్దము= సంవత్సరము One Year	పితృ రూపం Pitru form	ప్రథమ ఆబ్దికం Pradhama Abdikam


జననం కన్నా ముందు
మరణం తరువాత
ఆత్మ
(చైతన్యము)
మరో జన్మకు
ఆత్మ
పితృ(వసు రూపం)
జీవ
12 రోజుల తరువాత*
ప్రేత
జీవి
పంచభూతములు
<జీవి - ఆత్మ>
దేహ త్యాగం
మొదటి 10+2 రోజులు
దేహము-శరీరము
జీవాత్మ
మానవ రూపం
కర్మబద్ధ జీవితం
పితృ యజ్ఞము
అంత్యేష్టి,
కర్మకాండ 10+2 రోజులు
12+3 మాసికాలు
సంవత్సర శ్రాద్ధము

The cosmic journey

Of 'Consciousness' (aatma)



Beginning of the Journey at Creation



Living through 84 lakh formats, in panchabhoota accumulating Sanchita




Living through human format in panchabhoota, discharging the Sanchita through (–Prarabdha+Aagami)

Punarapi jananam – punarapi maranam

Attaining purity after full dischange of Sanchita



The purpose of human life on earth is to clear of portion of Sanchita (=Prarabdha) finally to attain purity back (moksha)


ఓం పరబ్రహ్మణే నమః
చల్లావారి
యల్లా జీయమ్
(సప్రయోగ ధర్మశాస్త్రం - ఆశౌచ భాగము)
226828
పబ్లిషర్స్ & బుక్ సెల్లర్స్ శ్రీ లక్ష్మీ నరసింహా ప్రెస్
చల్లావారి ప్రెస్, బచ్చుపేట, మచిలీపట్నం - 521 001
రిజిష్టర్డ్ కాపీరైట్
ఆపస్తంబ మహర్షి విరచిత
ఆపస్తంబ ధర్మసూత్రం
శ్రీ హరదత్తమిశ్రకృత
"ఉజ్జ్వల" వ్యాఖ్యానసహితం
||మనుస్మృతి||
తెలుగు తాత్పర్యముతో
తాత్పర్య రచన
డా.ఎస్.ఎల్.నరసింహాచార్య
ఎం.ఏ.పి.హెచ్.డి